పూల బజార్ సెంటర్‌లో ధర్నాచేస్తున్న నాయకులు

ప్రాజెక్టుల నిర్మాణానికి కృషి

- నీటి ఎద్దడి నివారణకు చర్యలు - జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం
- జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశంలో ఇంచార్జి మంత్రి నిమ్మల రామానాయుడు
- మంత్రిని అడ్డుకున్న సొంత పార్టీ నాయకులు

మాట్లాడుతున్న ఇంచార్జి మంత్రి నిమ్మల రామానాయుడు

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి/కలెక్టరేట్

కర్నూలు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి కృషి చేస్తామని జిల్లా ఇంచార్జి మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో జిల్లా అభివృద్ధి సమీక్షా మండలి సమావేశం నిర్వహించారు. ఇంచార్జి మంత్రి మాట్లాడుతూ కర్నూలు జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి ఆలోచన చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే కర్నూలు జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందన్నారు. అదే విధంగా డ్రోన్ హబ్‌గా కర్నూలు జిల్లాను తీసుకున్నామన్నారు. ప్రతి అంశంలోనూ కర్నూలు జిల్లాకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. పేదరికం నిర్మూలనకు సంబంధించిన పి4 కార్యక్రమంలో కూడా కర్నూలు జిల్లా ముందంజలో ఉండాలని సూచించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల సమయంలోనే అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు.. 14 లక్షల కోట్ల రూపాయలు అప్పు ఉన్నప్పటికీ కూడా రాజధాని లేని రాష్ట్రానికి అమరావతి రాజధాని నిర్మించే విషయంలో గానీ, అదే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కరువు రహిత రాష్ట్రంగా మార్చేటటువంటి పోలవరం ప్రాజెక్టు 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేసేందుకు గాని, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయకుండా నిలుపుదల చేయడంలో గానీ, రైల్వే జోన్ తీసుకొని వచ్చే విషయంలో గానీ ముందుకు వెళుతున్నామన్నారు. గత ప్రభుత్వంలో కియా, అమర రాజా , జాకీ తదితర పెద్ద ఎత్తున పరిశ్రమలు, పారిశ్రామికవేత్త లు పొరుగు రాష్ట్రాలకు పోయాయని, మన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వారిని వెనక్కు తీసుకుని వచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు. గత 5 సంవత్సరాల్లో లా అండ్ ఆర్డర్ అస్తవ్యస్తంగా ఉందని, గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా ఉండేదని, తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గంజాయి, డ్రగ్స్ మీద ఉక్కు పాదం మోపి, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చే ప్రక్రియ సిఎం నేతృత్వంలో సాగుతోందన్నారు. రాయలసీమ ప్రాంతాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, సాగు, తాగు నీటి రంగానికి ప్రాధాన్యత ఇచ్చి రాయలసీమను రత్నాల సీమగా మార్చాలనే ఆలోచన చేస్తున్నామన్నారు. వేసవిలో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో హంద్రీనీవా మీద ఒక రూపాయి కూడా ఖర్చు పెట్టలేదన్నారు. రైతులు తమ దిగుబడులను నిల్వ ఉంచుకునేందుకు కర్నూలు జిల్లాలో స్టోరేజీ కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఆర్‌డిఎస్, వేదవతి తిరిగి ప్రారంభిస్తామని, గురు రాఘవేంద్ర ప్రాజెక్టును తిరిగి గాడిలో పెడుతున్నామని, గుండ్రేవులపై పొరుగు రాష్ట్రాలతో చర్చిస్తామని, పందికోన రిజర్వాయర్ గురించి ఆలోచిస్తామని చెప్పారు. గత ప్రభుత్వం జల జీవన్ మిషన్ నిధులను దుర్వినియోగం చేశారని, చంద్రబాబు, పవన్ దాన్ని తిరిగి తీసుకొచ్చారని తెలిపారు. జిల్లాను విద్యా పరంగా అభివృద్ధి చేస్తామన్నారు. రాయలసీమలో ఇప్పటి వరకూ 95 శాతం ప్రాజెక్టులను నింపామని చెప్పారు.

పారిశ్రామికంగా, ఇరిగేషన్ పరంగా అభివృద్ధి
- మంత్రి టీజీ భరత్

కర్నూలు జిల్లాకు పారిశ్రామికంగా, ఇరిగేషన్ పరంగా అభివృద్ధి చేస్తామని పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. జిల్లాలో పరిశ్రమలకు సంబంధించిన మరో రెండు ప్రాజెక్టులపై చర్చించడం జరుగుతోందని అన్నారు. అటు పారిశ్రామికంగా, ఇటు నీటి పారుదల ప్రాజెక్టుల పరంగా జిల్లాను అభివద్ధి చేసేందుకు కషి చేస్తున్నామని తద్వారా జిల్లాలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరిగి, వలసల నివారణకు వీలవుతుందని మంత్రి తెలిపారు. డిడిఆర్‌సి సమావేశంలో ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

కొన్ని ప్రాజెక్టులు అవసరం : కలెక్టర్

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ ఇరిగేషన్ పరంగా కర్నూలు జిల్లాకు కొన్ని ప్రాజెక్టుల అవసరం ఉందన్నారు.. వేదవతి ప్రాజెక్ట్ మొత్తం రూ.1900 కోట్లతో చేపట్టాల్సి ఉండగా అందులో ఇప్పటి వరకూ రూ.110 కోట్ల పనులు జరిగాయన్నారు. ఆ ప్రాజెక్టు పనులు పూర్తి చేసినట్లయితే 80వేల ఎకరాలకు సాగునీటిని ఇవ్వగలుగుతామన్నారు. మార్చి 15 నాటికి 68 చెరువులను నీటితో నింపామని చెప్పారు. పందికోన రిజర్వాయర్‌కు రూ.250 కోట్లు ఖర్చు చేసినట్లయితే 40 వేల ఎకరాలకు నీరు ఇవ్వచ్చునన్నారు. రాజోలి బండ ప్రాజెక్ట్ గురించి కూడా కలెక్టర్ ప్రస్తావించారు. 2 నెలలలో హంద్రీలో జంగిల్ క్లియరెన్స్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. సమీక్షలో చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎమ్మెల్యేలు గౌరు చరిత, జయనాగేశ్వర రెడ్డి, పార్థసారథి, కెఇ శ్యామ్ బాబు, బొగ్గుల దస్తగిరి, విరూపాక్షి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, జెసి డాక్టర్ బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మంత్రిని అడ్డుకున్న టిడిపి నాయకులు

కర్నూలులోని స్టేట్ గెస్ట్ హౌస్ వద్ద జిల్లా ఇన్చార్జి మంత్రి నిమ్మల రామానాయుడును ఆదోని టిడిపి నాయకులు అడ్డుకున్నారు. ఆదోని నియోజకవర్గంలో బిజెపి ఎమ్మెల్యే పార్థసారధి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, తెలుగుదేశం నాయకులను, కార్యకర్తలను పట్టించుకోవడం లేదని ఆదోని టిడిపి నాయకులు మంత్రికి ఫిర్యాదు చేశారు. ఆదోని నుంచి వచ్చిన తెలుగుదేశం కార్యకర్తలు గెస్ట్ హౌస్ బయట ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి డౌన్ డౌన్, దమ్ముంటే రాజీనామా చేసి గెలవాలని అంటూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరిస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు టిడిపి నాయకులకు సర్దిచెప్పారు.

పెంచిన గ్యాస్ సిలిండర్ ధర తగ్గించాలి

- కర్నూలు పూల బజార్ సెంటర్‌లో సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గించాలని ఓల్డ్ సిటీ పూల బజార్ సెంటర్లో మంగళవారం సిపిఎం తరపున ధర్నా చేశారు. ఈ ధర్నాకు సిపిఎం నగర నాయకులు సి.జయమ్మ అధ్యక్షత జరిగిన ధర్నానుద్దేశించి సిపిఎం కార్యవర్గ సభ్యులు అబ్దుల్ దేశాయ్, సిపిఎం నాయకులు అబ్దుల్ నయీమ్‌లు మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ధరలు మీద ధరలు పెంచుతూ ప్రజల మీద మోయలేని భారాలు వేస్తున్నారన్నారు. వంట చేసుకుని తినే పరిస్థితి లేదు ప్రజలకు ఒక పూట తిని పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. గ్యాస్ ధరలు పెరగడంతో మళ్ళీ కట్టెలు పోయ్యితెచ్చుకొని వండుకోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎక్సేంజ్ సుంకం పేరుతో గ్యాస్ సిలిండర్ ధర పెంచుతూ పోతుండడంతో సామాన్యులపై భారం పడుతూనే ఉందన్నారు. ప్రస్తుతం గ్యాస్ ధర రూ.858 ఉంటే ఒకేసారి రూ.50 పెంచడంతో రూ.908 చేరిందన్నారు. పేద ప్రజలకు, సామాన్య, మధ్యతరగతి ప్రజలకు గ్యాస్ ధర పెను భారం అయిందన్నారు. 2014 బిజెపి అధికారం రాకముందు ఒక గ్యాస్ సిలిండర్ ధర రూ 450 ఉన్నదని, బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బ్యాంక్ అకౌంట్ లో సబ్సిడీ కేంద్ర ప్రభుత్వం వేస్తుందని చెప్పి రూ.850 పెంచారన్నారు. కొన్ని సంవత్సరాలు సబ్సిడీతో కూడిన డబ్బులు బ్యాంకు ఖాతాలో కేంద్ర ప్రభుత్వం కలిపిందన్నారు. ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ డబ్బులను బ్యాంకు ఖాతాల్లో జమ చేయలేదని, ప్రజలు గ్యాస్ డబ్బులు రూ.850 కట్టడం ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అలవాటు చేసిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన గ్యాస్ సిలిండర్ ధర తగ్గించాలని డిమాండ్ చేశారు. తగ్గించలేని సందర్భంలో పెద్ద ఎత్తున జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సభ్యులు షేక్, చాంద్‌బాష, ఇలియాజ్, బద్రునిస్సా, జహంగీర్, మన్నెంరాజు, శాలిబాష, నూర్ తదితరులు పాల్గొన్నారు.

ఖాళీగా ప్రభుత్వ ఆధీనంలోని గోడౌన్లు

- ప్రయివేటు గోడౌన్లలో ప్రభుత్వ బియ్యం
- రూ.కోట్ల ప్రజాధనం వృథా ఎందుకు
- వేర్ హౌస్ గోడౌన్ ఎదుట పిపిఎస్‌ఎస్ ధర్నా

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

అధికారుల తప్పుడు నిర్ణయాల వల్ల నాలుగేళ్లుగా రూ. కోట్ల ప్రజాధనం వృథా చేయడంతో పాటు కార్యాలయాన్ని కూలగొట్టి మూడేళ్లైనా.. పట్టించుకునే దిక్కే లేకుండా పోయిందని పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి, ఎం.నాగరాజు, ఫుడ్ బ్యాంక్ కమిటీ అధ్యక్షులు ఆర్. చంద్రశేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం గోడౌన్ల ప్రయివేటీకరణ ఆపాలని, ప్రభుత్వ ఆస్తులను, ప్రజాధనాన్ని కాపాడాలని పిపి ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో వేర్ హౌస్ గోడౌన్ ఎదుట ధర్నా చేశారు. వారు మాట్లాడుతూ రైతుల ఇచ్చే ఎరువులు, ఆహార ధాన్యాలు నిల్వ ఉంచాలనే మంచి ఉద్దేశంతో ప్రభుత్వం రూ.కోట్ల వెచ్చించి భూములు సేకరించి గోడౌన్ల తో పాటు మేనేజర్ కోసం కార్యాలయాలను కూడా నిర్మించారని తెలిపారు. ప్రభుత్వ జిఒలను, నిబంధనలను తుంగలో తొక్కి కొన్ని గోడౌన్లు ప్రైవేటు వాళ్ళ చేతిలో పెట్టారన్నారు. కొన్ని గోడౌన్లు ఖాళీగా పెట్టారని, ప్రభుత్వ బియ్యాన్ని ప్రైవేటు గోడౌన్లలో నిలువ చేశారని తెలిపారు. రేడియో స్టేషన్ సమీపంలో ప్రభుత్వ ఆధీనంలోని వేర్ హౌస్ గోడౌన్లలో 600 లారీల బియ్యం బస్తాలు నిల్వచేసే అవకాశం ఉందన్నారు. ఈ గోడౌన్లను ఖాళీగా పెట్టి, 565 జీవోను.. ఉన్నతాధికారుల ఆదేశాలను తుంగలో తొక్కి ప్రయివేటు గోడౌన్లలో ప్రభుత్వ బియ్యాన్ని నిలువ చేశారన్నారు. దీనివల్ల కోట్ల ప్రజాధనం వృథా అయిందని తెలిపారు. ఇందిరాగాంధీ నగర్ సమీపంలో ని ఎపి వేర్ హౌస్‌గో డౌన్ సమీపంలో మేనేజరు, సిబ్బంది కోసం నిర్మించిన కార్యాలయాన్ని ఎవరు కూలగొట్టారు..! అధికారులా? కాంట్రాక్టర్లా..? అని ప్రశ్నించారు. కూలగొట్టి మూడేళ్లైనా పట్టించుకునే నాధుడే కరువయ్యారని అన్నారు. కూటమి ప్రభుత్వం స్పందించి కులగొట్టిన ఆఫీసుపై విచారణ జరిపించాలన్నారు. గోడౌన్లను వాటి స్థలాలను, ప్రజాధనాన్ని కాపాడాలని అసిస్టెంట్ మేనేజర్ వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సివి వర్మ, మహమ్మద్ యూనూస్, బిప్రభాకర్‌రెడ్డి ఎన్.పీటర్, ఎ.వెంకటేశ్వర్లు, ఎన్. మద్దిలేటి, సి.నాగరాజు, ఎం.జిలాని, బి.శశి కుమార్ రెడ్డి, కె.మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి

హంద్రీనీవా పంట కాలువలు నిర్మించాలి

- తాగునీటి సమస్య పరిష్కరించాలి
- జిల్లా ఇన్‌ఛార్జి మంత్రికి సిపిఎం వినతి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లాలోని హంద్రీనీవా సుజల స్రవంతి ఎత్తిపోతల పథకం పంట కాల్వలు పూర్తి చేసి జిల్లాలో రూ.80 వేల ఎకరాలకు సాగునీరు, వందలాది గ్రామాలకు తాగునీరు అందించాలని సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. మంగళవారం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నిమ్మల రామానాయుడును సిపిఎం జిల్లా కమిటీ ప్రతినిధి బృందం కలిసి వినతిపత్రం సమర్పించింది . ఈ బృందంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్ రాధాకృష్ణ, ఎండి.ఆనంద్ బాబు ఉన్నారు. హంద్రీనీవా సుజల స్రవంతి పథకం నత్తనడకగా నడుస్తుందన్నారు. పందికోన రిజర్వాయర్ ద్వారా కేవలం రూ.18500 ఎకరాలకు మాత్రమే సాగునీరు అందుతుందన్నారు. పత్తికొండ, దేవనకొండ, ఆలూరు నియోజకవర్గంలో పంట కాలువల నిర్మాణం చేపట్టకపోవడంతో హంద్రీనీవా కాలువలో నీరున్న రైతులకు అందే పరిస్థితి లేదన్నారు. హంద్రీనీవాకు దేవనకొండ మండలం గుండ్లకొండ గ్రామం దగ్గర స్లుయిజ్, హోసూరు దగ్గర ఒక స్లుయిజ్ ఏర్పాటు చేయడం ద్వారా పత్తికొండ దేవరకొండ మండలాల్లో చాలా గ్రామాలకు సాగునీరు అందే అవకాశం ఉంటుందన్నారు. తక్షణమే పంట కాల్వల నిర్మాణం చేపట్టాలన్నారు. ఆర్‌డిఎస్ కుడి కాలువ నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలన్నారు. తుంగభద్ర డ్యాం నుండి నీటిని విడుదల చేయించి జిల్లాలోని చెరువులను నింపి తాగునీటి కొరత నివారించాలన్నారు. జిల్లాలో రోడ్ల మరమత్తులు ఆరు నెలలలో పూర్తి చేస్తామన్న ప్రభుత్వం నేటికీ పూర్తి చేయలేదన్నారు. ప్రధానంగా ఎమ్మిగనూరు నుండి మాలపల్లికి వెళ్లే రహదారి చాలా అధ్వానంగా ఉందన్నారు. కర్నూలు నుండి ఎమ్మిగనూరుకు వెళ్లే రహదారులు ప్యాచ్ వర్క్స్ తప్ప రోడ్డు పూర్తిస్థాయిలో మరమ్మతు చేయలేదన్నారు. కోటకొండ నుండి గుండ్ల కొండకు వెళ్లే రహదారి దుర్మార్గంగా ఉందని పేర్కొన్నారు. ఆదోని మండలం దానాపురం నుండి హోలగుంద మండల కేంద్రానికి ఉన్న ప్రధాన రహదారి నిర్మాణం చేపట్టాలన్నారు. ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్ పరిధిలో ఉన్న రోడ్ల నిర్మాణం కోసం నిధులు కేటాయించాలన్నారు. తక్షణమే మరమ్మతులు చేయడానికి చర్యలు చేపట్టాలన్నారు. టిడ్కో ఇండ్లు లబ్ధిదారులకు వెంటనే ఇవ్వాలని, ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని జిల్లా మంత్రిని కోరారు.

మంత్రి నిమ్మల రామానాయుడుకు వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు నగరంలోని 23వ వార్డు శ్రీరాంనగర్‌లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాడేకార్యక్రమం నిర్వహించారు. ఆశ డే సందర్భంగా సిఐటియు నగర అధ్యక్షులు ఆర్.నరసింహులు ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని పిహెచ్‌సి హెల్త్ ఆఫీసర్ డాక్టర్ దివ్యకు అందజేశారు. ఆర్.నరసింహులు ఆశా వర్కర్ల సమస్యలను హెల్త్ ఆఫీసర్‌కు వివరించారు. పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లని ప్రభుత్వ కార్మికులుగా గుర్తించాలని, ఇతర సౌకర్యాలను కల్పించాలని, కోరారు. దీర్ఘకాలంగా పని చేస్తున్న ఆశా వర్కర్లకు కనీస వేతనాలు చెల్లించాలని, కార్మికులుగా గుర్తించాలని, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని పెన్షన్ఇవ్వాలని కోరారు. ఎన్‌హెచ్‌ఎం స్కీం ఏర్పడి20 సంవత్సరాలు అయినప్పటికీ కనీస వేతనాలు చెల్లించడం లేదన్నారు. విధినిర్వహణలో ప్రమాదవశాత్తు, అనారోగ్యాలతో చాలామంది చని పోతున్నారన్నారు. ప్రభుత్వం ఆశ వర్కర్లకు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. ఆశ వర్కర్లకు సెలవులు ఇవ్వడం లేదని, ఇంట్లో మనుషులు చనిపోయినా అనారోగ్యాలపాలైనా చూసుకోవడానికి అవకాశం లేకుండా సెలవులు సెలవులు ఇవ్వకుంటే ఎలా అని ప్రశ్నించారు. నెలకు నాలుగు రోజులైనా సెలవులు ఇవ్వాలని, గతంలో 1000 మందికి ఒక ఆశాను నియమించారని, ప్రస్తుతం 3000 నుండి 4000 మందికి ఒక్క ఆశను నియమించి పని భారం పెంచారన్నారు. పాతపద్ధతిని కొనసాగించాలని కోరారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆశా వర్కర్ల సమస్యలుపరిష్కారం చేయాలని కోరారు. హెల్త్ ఆఫీసర్ డాక్టర్ దివ్య స్పందించి మాట్లాడుతూ మీరు ఇచ్చిన అర్జీని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మీ సమస్యల పరిష్కారం కొరకు కషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పద్మావతి, వెంకట రమణమ్మ, శాంత కుమారి, రసూల్‌బి, నరసమ్మ, నాగమణి, నాగమ్మ పాల్గొన్నారు.

విచారణ పేరుతో కాలయాపన తగదు

ఎపిసికి ఎంఆర్‌పిఎస్ వినతి

ప్రజాశక్తి - క్రిష్ణగిరి : క్రిష్ణగిరి మండల కేంద్రంలో ఉన్న మోడల్ స్కూల్లో మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యమైన ఆహారాన్ని అందించకుండా అవక తవకలకు పాల్పడి , మెనూ ప్రకారం ఆహారం సిద్ధపరచకుండా విద్యార్థుల అర్ధాకలికి కారణమైన ప్రిన్సిపల్ నిర్మల కుమారిపై ఇంతవరకు చర్యలు ఎందుకు తీసుకోలేదని ఎంఆర్‌పిఎస్ నాయకులు హనుమంతు మాదిగ ప్రశ్నించారు. ఏదైనా జరగరాని అఘాయిత్యం జరిగేంత వరకు అధికారులు స్పందించరా? విచారణ పేరుతో కాలయాపన తగదన్నారు. విద్యా సంవత్సరం పూర్తి కావస్తున్నా, సంఘటన జరిగి నెలలు గడుస్తున్నా అధికారులు ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకోకపోవడంపై ఆంతర్యం ఏమిటన్నారు. విలువలతో కూడిన విద్యా బుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయులే విలువలను మరచి సంపాదనే వారి లక్ష్యంగా ముందుకు వెళుతున్న ఇటువంటి వారిపై ఖచ్చితంగా చర్యలు తీసుకోవాలని హనుమంతు మాదిగ ఎపిసినిని కోరారు. స్పందించిన ఎపిసి శ్రీనివాసులు ప్రిన్సిపల్ నిర్మల కుమారిపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జూన్ 10 నాటికి హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ కాలువ పనులు పూర్తి

- ప్రాజెక్ట్‌కు రూ. 3,240 కోట్ల నిధులు
- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

మాట్లాడుతున్న మంత్రి నిమ్మల రామానాయుడు

ప్రజాశక్తి -పత్తికొండ/మద్దికెర

జూన్ 10 నాటికి హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ వెడల్పు పనులు పూర్తి చేయాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు హంద్రీ నీవా ప్రాజెక్ట్ ఇంజనీర్లను, ఏజెన్సీలను అధికారులను ఆదేశించారు. మంగళవారం పత్తికొండ సమీపంలో 119 కిమీ నుండి 114 కిలోమీటరు వరకు హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ వెడల్పు పనులను మంత్రి పరిశీలించారు. పనుల పురోగతి పై అధికారులు, ఏజెన్సీ ల ప్రతినిధులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. అనంతరం పత్రిక విలేకరుల సమావేశంలో మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ ప్రాజెక్ట్ అత్యంత కీలకమైన ప్రాజెక్ట్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి.రామారావు ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారన్నారు. 2014 - 19 లో నారా చంద్రబాబు నాయుడు రూ. 5 వేల కోట్లు హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ ప్రాజెక్ట్ కి నిధులు కేటాయించారన్నారు. 2019లో ప్రభుత్వం మారడంతో వైసిపి ప్రభుత్వం కనీసం రూ.500 కోట్లు కూడా ఖర్చు పెట్టలేదన్నారు. మాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అత్యంత ముఖ్యమైన ప్రాజెక్టు లలో హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ ప్రాజెక్ట్ కూడా ఒకటిగా చేర్చామన్నారు. అసెంబ్లీ బడ్జెట్ కేటాయింపుల్లో హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టుకు రూ.3,240 కోట్ల బడ్జెట్ ను కేటాయించామన్నారు. గత ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిన కరెంట్ బకాయిలు కూడా ఈ ప్రభుత్వమే క్లియర్ చేసే విధంగా బడ్జెట్‌లో నిధులను కేటాయించామన్నారు. హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ ప్రాజెక్ట్ విస్తరణ పనులను ఏప్రిల్, మే నెలలో మాత్రమే పూర్తి చేయాల్సి ఉంటుందని, తదుపరి జూన్ మాసంలో వర్షాలు కురుస్తాయన్నారు. అందువల్ల పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు 9 ప్యాకేజీలుగా విభజించామన్నారు.0 నుండి 88 కిలోమీటర్ల వరకు 1 ప్యాకేజ్, 88 నుండి 216 కిలోమీటర్ల వరకు 1 ప్యాకేజ్, 216 నుండి 400 కిలోమీటర్ల వరకు 5 ప్యాకేజీలు, పుంగనూరు బ్రాంచ్ కెనాల్ 0 నుండి 75 కిలోమీటర్ల వరకు 2 ప్యాకేజీలు మొత్తం 9 ప్యాకేజీ లుగా విభజించి పనులను త్వరితగతిన అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏడాదిలోపు ఈ ప్రాజెక్ట్ పనులు పూర్తి చేసి నీరు అందించాలన్నదే ముఖ్యమంత్రి ముఖ్య మంత్రి లక్ష్యమని అన్నారు. పనులను నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారుల మీద, ఏజెన్సీ ల మీద ఉందన్నారు. పనులలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. ఏవైనా పర్మిషన్ లకు సంబంధించి సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని వస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. మరో వారంలో మళ్లీ ఈ అంశంపై సమీక్ష నిర్వహిస్తామని, అంతలోపు గణనీయంగా ప్రోగ్రెస్ చూపించాలని అధికారులను ఆదేశించారు. జూన్ 10 లోపు పనులను పూర్తి చేసి కాలువ ద్వారా 3850 క్యూసెక్కుల నీటిని ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ ఎమ్మెల్యే కెఇశ్యామ్‌కుమార్, గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య, పత్తికొండ ఆర్‌డిఒ భరత్, ఇంజనీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వరరావు, హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ చీఫ్ ఇంజనీర్ నాగరాజు, వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ బొజ్జమ్మ, టిడిపి జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, నాయకులు తుగ్గలి నాగేంద్ర, విష్ణువర్ధన్ రెడి తదితరులు పాల్గొన్నారు.

రైతు సంఘం నాయకులు మంత్రికి వినతి...

హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు ద్వారా పత్తికొండ మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాలకు సాగునీరు, తాగునీరు అందించాలని రైతు సంఘం నాయకులు మంత్రిని కోరారు. పత్తికొండ మీదుగా హోసూరు గ్రామం దగ్గర తూము ఏర్పాటు చేసి పెద్దహల్తి, చిన్నహుల్తి, జూటూరు, మండగిరి, ముత్తుకూరు గ్రామంలోని సుమారుగా 20,000 ఎకరాలకు బీడు భూములకు సాగునీరు అందించొచ్చని అన్నారు. రైతు సంఘం నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు రంగారెడ్డి, మండల కార్యదర్శి సిద్దయ్య, రైతు సంఘం నాయకులు గంగన్న మంత్రి నిమ్మల రామానాయుడును కలిసి సమస్యలతో కూడిన ఉన్న వినతి పత్రాన్ని అందజేశారు.

సంయమనం పాటించాలి

బొమ్మిరెడ్డిపల్లెను సందర్శించిన ఎస్‌పి

ప్రజాశక్తి- వెల్దుర్తి

వెల్దుర్తి మండలం లోని బొమ్మిరెడ్డి పల్లె గ్రామాన్ని మంగళవారం జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఎన్నికల ఫలితాల అనంతరం టిడిపి నాయకుని హత్య జరగడంతో వైసిపి మద్దతుదారులు ఊరు విడిచి వెళ్లిపోయారు. హైకోర్టు ఆదేశాలతో పోలీసుల సమక్షంలో సోమవారం తిరిగి సొంత గ్రామంలోకి వచ్చారు. దాంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో ఎస్‌పి గ్రామంలోని ఇరు వర్గాలకు చెందిన వారితో మాట్లాడారు. ఎటువంటి అల్లర్లకు ఘర్షణలకు పాల్పడకుండా శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా సంయమనం పాటించాలన్నారు. అటువంటివి ఏమైనా ఉంటే పోలీసుల దృష్టికి తీసుకు రావాలని అన్నారు. గ్రామంలోని ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని పోలీసులను ఆదేశించారు. కార్యక్రమంలో కర్నూలు డిఎస్‌పి ప్రసాద్ బాబు, కర్నూలు సిఐ రామానాయుడు, వెల్దుర్తి సిఐ మధుసూదన్ రావు, ఎస్ఐ జి అశోక్, క్రిష్ణగిరి ఎస్ఐ మల్లికార్జున పాల్గొన్నారు.

గ్రామస్తులతో మాట్లాడుతున్న జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్

నిబంధనలకు విరుద్ధంగా ఫీజు వసూలు

- విద్యాహక్కు చట్టం దుర్వినియోగం

ప్రజాశక్తి-పత్తికొండ : రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం (ఆర్‌టిఇ) విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ స్కూళ్లలో 25 రిజర్వేషన్ కల్పిస్తూ నిబంధనలు పాటించాలని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. పత్తికొండ పట్టణంలోని సెంట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లోని 2024-25 విద్యా సంవత్సరంలో పేద విద్యార్థుల కోసం 25శాతం రిజర్వేషన్ కల్పిస్తూ 26 మంది విద్యార్థులను చేర్చుకున్నారు. సోమవారం స్కూల్ ప్రిన్సిపల్ విద్యార్థుల తల్లిదండ్రుల జనార్ధన్, మస్తాన్‌వలి, రాజేష ,సద్దాం హుస్సేన్, రజాక్ ,మధు పిలిచి స్కూల్ ఫీజు చెల్లించాలని చెప్పడంతో ఒక్కసారిగా అవాక్కయ్యారు. విద్యార్థుల తల్లిదండ్రులని చూడకుండా ఫీజు చెల్లిస్తేనే పరీక్షలు రాయిస్తాం, లేదంటే బయట నిలబెడతామంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా సంవత్సరం మొదటిలో ప్రభుత్వమే ఫీజు చెల్లిస్తుందని పిల్లల్ని స్కూల్లో చేర్చామని, ఇప్పటికిప్పుడు ఫీజు చెల్లించమంటే ఎక్కడి నుండి తీసుకురావాలని ఆవేదన వ్యక్తం చేశారు. కూలి పని చేసుకుంటూ బతుకు బండి లాగుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

కోడుమూరు నీటి సమస్య పరిష్కరిస్తాం : మంత్రి

ప్రజాశక్తి - కోడుమూరు రూరల్

కోడుమూరు పాత బస్టాండులో టిడిపి సీనియర్ నాయకులు డి.విష్ణువర్ధన్ రెడ్డి, కోడుమూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఆధ్వర్యంలో కోడుమూరు పట్టణ ప్రజలు, మండల ప్రజలు స్థానిక టిడిపి నాయకులు సాగు, తాగునీరు ఎదుర్కొంటున్న సమస్యలపై నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి స్పందించి వెంటనే కోడుమూరు నియోజకవర్గంలో ముఖ్యంగా కోడుమూరు పట్టణంలో మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యపై కచ్చితంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పట్టణంలోని స్థానిక టిడిపి నాయకులు కెఇ.మల్లికార్జున గౌడ్, హనుమంతప్ప, గంగాధర్ నాయుడు, రవిగౌడ్ ,ఎల్లప్పనాయుడు, గోపాల్ నాయుడు, బడేసావ్ గౌడు, తదితరులు పాల్గొన్నారు.

1500 రోజులు - 1500 కవితలు

- సత్యనారాయణ గుప్తా రికార్డు

ప్రజాశక్తి - కర్నూలు కల్చరల్

సామాజిక చైతన్యమే లక్ష్యంగా సామాజిక సమస్యలను వస్తువులుగా చేసుకుని 1500 రోజులు 1500 కవితలను రాసి చరిత్ర సృష్టించారు. కర్నూలుకు చెందిన కొత్తూరు సత్యనారాయణ గుప్తా చాలా ఏళ్లుగా కవిత్వం రాస్తున్నారు. గతంలో సత్యం భావాలు పేరుతో కవితా సంపుటి తీసుకొచ్చారు. ఆ కవితల్ని ఆడియో రూపంలో తీసుకొచ్చి ఆ రోజుల్లోనే సంచలనం సృష్టించారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న దారుణాలు, దుర్మార్గాలు, ఆవేదనలను విభిన్నమైన శీర్షికలతో 1500 కవితలు రాశారు. త్వరలో పుస్తకాన్ని వెలువరిస్తున్నట్లు ఆయన వివరించారు. సత్యనారాయణ గుప్తా ప్రతి ఏడాది మహిళా కవి సమ్మేళనం నిర్వహిస్తారు. గణేష్ సాహిత్య సంస్థను నెలకొల్పి దశాబ్ద కాలంగా సాహిత్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

ఫుడ్ కమిషన్ చైర్మెన్ సుడిగాలి పర్యటన

ప్రజాశక్తి - ఆలూరు

రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మెన్ ప్రతాప్ రెడ్డి పత్తికొండ డివిజన్ లో మంగళవారం దేవనకొండ, పత్తికొండ, మద్దికేర,ఆలూరు లో సుడిగాలి పర్యటన చేశారు. ప్రభుత్వ హాస్టల్, డీలర్ షాప్, సివిల్ సప్లయ్ గోడౌన్ లను తనిఖీ చేశారు. భోజనం వసతులపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆలూరులో కేజీబీవీ పాఠశాలలో మీడియాతో మాట్లాడుతూ సివిల్ సప్లయ్ ఐసిడిఎస్,మధ్యాహ్నం భోజనం, హాస్టల్స్,పిఎం మాతృ వందన యోజన పథకం,రేషన్ డీలర్ షాప్, ఎండిఎం ఆపరేటర్ల పై తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే ఆలూరు లో కేజీబీవీ, గిరిజన గురుకుల, ఆశ్రమ పాఠశాల, బిసి సమీకృత హాస్టల్, సివిల్ సప్లై గోడౌన్ తనిఖీలు నిర్వహించారు. వాటిలో మేజర్ సమస్యలు లేవు పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పథకంలో రికార్డు లు సరిగా లేకపోవడంతో పత్తికొండలో ఒకరికి షోకాజ్ నోటీసు ఇచ్చామన్నారు. పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలలో అందించే గుడ్డు 55 గ్రాములు ఉండాలని, మరీ చిన్న సైజ్ లో సరఫరా చేస్తున్నారన్నారు. బిసి హాస్టలో 2019 లో ఇచ్చిన మెను వాడుతున్నారు. 2023 లో ఇచ్చిన జిఓ ప్రకారం అమలు చేయాలని జిల్లా అధికారులకు తెలిపామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజలకు, విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందజేయాలనే సంకల్పంతో చాలా ఖర్చుతో ఆహారం అందజేస్తుందన్నారు. ఇందులో అధికారులు, ఏజెంట్లు, కాంట్రాక్టర్లు కక్కుర్తి పడి నోటికాడి కూడును లాగొద్దని తెలిపారు. ఏపి ఫుడ్ కమిషన్‌కు వీడియో పూర్తి వివరాలతో వాట్సాప్ నెం : 9490551117 కు ఫిర్యాదు చేస్తే విచారించి వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఆలూరు తహసీల్దార్ గోవింద్ సింగ్, ఎంఇఒ కోమల దేవి,డిటి దీప పాల్గొన్నారు.

ఆలూరులో కెజిబివిలో మాట్లాడుతున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి

బ్రిడ్జి, తూము పూర్తి చేయాలని మంత్రికి వినతి

ప్రజాశక్తి-చిప్పగిరి

బంటనహాల్ గ్రామ ప్రజలకు గుంతకల్ పోవడానికి సరైన రహదారి లేనందువలన ఆ ఇబ్బందులు తొలగించడానికి రహదారి నిర్మాణ పనులు, హంద్రీనీవా పై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని, హంద్రీనీవాకు ప్రత్యేక తూము నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలని సోమవారం గుంతకల్ గెస్ట్ హౌస్‌కు వచ్చిన కర్నూలు జిల్లా ఇన్చార్జి మంత్రి నిమ్మల రామానాయుడుకు గుంతకల్లు ఎమ్మెల్యే జయరాం ఆధ్వర్యంలో మాజీ జడ్‌పిటిసి, సంఘం అధ్యక్షుడు ఏరూరు మీనాక్షి నాయుడు బంటన హాల్ గ్రామ సర్పంచి సుశీలమ్మ తనయుడు సురేష్ వినతి పత్రాన్ని అందజేశారు. మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ మీ సమస్యలపై ఉన్నతాధికారులతో మాట్లాడిన తర్వాత ముఖ్యమంత్రి చెప్పి త్వరలో పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను విడుతల వారీగా పరిష్కరించడానికి కృషి చేస్తుందన్నారు. పార్టీలో కష్టపడిన వారికి నామినేటెడ్ పోస్టులు దక్కుతాయన్నారు. టిడిపి నాయకులు మాజీ ఎంపిటిసి నరసింహులు, నాయకులు పాల్గొన్నారు.

మంత్రికి వినతిపత్రం ఇస్తున్న టిడిపి నాయకులు

పి కోటకొండకు సాగునీరు అందించాలి

ప్రజాశక్తి- దేవనకొండ : దేవనకొండ మండలం పి.కోటకొండ గ్రామానికి సాగునీరు అందించాలని రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ ,మండల కన్వీనర్ విజయ్ భాస్కర్ గౌడ్, సీనియర్ నాయకులు ఉచిరప్ప, టిడిపి పార్టీ మండల ఉపాధ్యక్షులు మల్లపల్లె రంగడు, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు మంగళవారం వినతి పత్రం ద్వారా కోరారు. వారు మాట్లాడుతూ గ్రామ చిన్నోని చెరువుకు నీళ్ల వదలాలని, గుండ్లకొండ దగ్గర స్లూయిజ్ ఏర్పాటు చేసి దానిద్వారా గుడిమెరాళ్ల, బంటుపల్లె, బేతపల్లె, పి.కోటకొండగ్రామాలకు సాగునీరు అందించాలని కోరారు. ఫ్యాక్షన్ ముద్ర పడిన పి కోటకొండ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని సాగునీరు లేకపోవడం వల్ల పచ్చని పంట పొలాలు బీడు భూములుగా మారిపోతున్నాయన్నారు. వర్షం ద్వారా వేసిన పంటలు సరిగా పండక .. బతుకుతెరువుకు గ్రామం వదిలి వలసలు పోతున్నారన్నారు. మా గ్రామం మారాలన్నా మా గ్రామంలో యువత మారాలన్నా సాగునీరు అందించాలని కోరారు. గ్రామానికి చెందిన రైతులు మార్కండేయులు, డీలర్ బజారి, ముగి.వెంకటేష్, పాడే రామాంజి, మల్లేపల్లి జయన్న పొక్కల వెంకటేష్, తోక చెన్నకేశవులు, పెద్దలక్ష్మణస్వామి పాల్గొన్నారు.

మంత్రికి వినతిపత్రం ఇస్తున్న కప్పట్రాళ్ల బొజ్జమ్మ ,తదితరులు

చిరుధాన్యాల సాగు పై రైతులకు శిక్షణ

ప్రజాశక్తి - గోనెగండ్ల

షెడ్యూల్ కులాల ఉప ప్రణాళికలో భాగంగా ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్ సహకారంతో ఏరువాక కేంద్రం కర్నూలు వారి ఆధ్వర్యంలో రైతులకు చిరుధాన్యాల సాగులో మెళకువలు, విలువ ఆధారిత ఉత్పత్తులు తయారీపై గోనెగండ్ల మండల పరిధిలోని కులుమాల గ్రామంలో మంగళవారం విక్షణ నిర్వహించారు. ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సుజాతమ్మ మాట్లాడుతూ జొన్న, సజ్జ, రాగులు, సామ, ఊద, అరికలు, వరిగ సాగు మెళకువలు, పురుగు తెగుళ్ల యాజమాన్యం విలువ ఆధారిత ఉత్పత్తులు గురించి వివరించారు. మేలు రకాలు గురించి కలుపు యాజమాన్యం, మార్కెటింగ్ పద్ధతుల గురించి వివరించారు. శాస్త్రవేత్త రవి కిషోర్ చిరుధాన్యాల విలువ ఆధారిత ఉత్పత్తులు గురించి వివరించారు. రాగిలో కాల్షియం, సజ్జలో ఇనుము ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో పెరుగుతాయి. వీటి వలన ఆహార భద్రతతో పాటు అన్ని పోషకాలు అందుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు సహాయ వ్యవసాయ సంచాలకులు మహమ్మద్ ఖాద్రి, గోనెగండ్ల మండల వ్యవసాయ అధికారిణి హేమలత, గ్రామ ఉద్యాన సహాయకులు రహీమ్, ఎఫ్‌పిఒ సభ్యులు వెంకటేశ్వర్లు, రామాంజనేయులు, గ్రామ సర్పంచి రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శాస్త్రవేత్త డాక్టర్ సుజాత

బండలాగుడు విజేత గోవిందవాడ వృషభాలు

ప్రజాశక్తి - చిప్పగిరి

శ్రీరామనవమి పండగను పురస్కరించుకొని చిప్పగిరి మండలం నేమకల్లు గ్రామంలో సర్పంచి ప్రేమ్ కుమార్, గ్రామ పెద్దలు, గ్రామస్తుల ఆధ్వర్యంలో మంగళవారం బండలాగుడు పోటీలు నిర్వహించారు. అనంతపురం జిల్లా గోవిందవాడ గ్రామానికి చెందిన గోవిందులు రాజు, నరసింహులుకు చెందిన వృషభాలు ప్రథమ స్థానం సాధించి విజేతగా నిలిచాయి. జొన్నగిరి గ్రామానికి చెందిన మస్తాన్ వృషభాలకు రెండో స్థానం, నల్లగొండ రాముకు చెందిన వృషభాలకు మూడో స్థానం, మొలగివెల్లి గురునాథకు చెందిన వృషభాలు నాల్గో స్థానంలో నిలిచాయి. గెలుపొందిన వృషభయజమానులు వరుసగా మొదటి బహుమతి రూ,30 వేలు, రెండో బహుమతి రూ. 20 వేలు, మూడో బహుమతి రూ. 15వేలు, నాల్గో బహుమతి రూ.10,116 వేల నగదు పురస్కారాలు అందుకున్నారు. మొదటి బహుమతి రూ. 30 వేలను ఎమ్మెల్యే బూసిన విరుపాక్షి స్పాన్సర్ చేశారు. 5, 6, 7, 8 వరుసల్లో గెలుపొందిన వృషభాలకు బహుమతులను అందజేశారు. సర్పంచి మాట్లాడుతూ బండలాగుడు పోటీలు విజయవంతం చేసేందుకు సహకరించిన గ్రామ పెద్దలకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

కావలెను

A.P. Transco, Carrying CBD.Gang EHT line works of EHT 400 KV Lines Section. Narnoor నందు ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన పని చేయుటకు క్రింద కనబరిచిన Worker కావలెను.

Highly Skilled

BC-A(W):Qualification: Vth Class Pass

Age : 18 to 35 Years below.

గమనిక : 400 KV Towers ఎక్కుట మరియు moving on Julas (Rope Cradile) తెలిసి వుండవలెను. పై తెలిపిన Postకు చేయుటకు అభ్యర్థులు కావలెను. అర్హత వున్నవారు 15 రోజులలోపు తమ Bio-Dataతో పాటు Vth Class Pass, Caste Certificate మరియు ఆధార్‌కార్డుల ను జత చేసి ఈ క్రింది చిరునామాకు పంపగలరు.

జి.భాస్కర్ రెడ్డి,
కాంట్రాక్టర్,
సెల్: సెల్: 9703732540.

ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి - గోనెగండ్ల

అర్హులైన పేదలందరికీ 3సెంట్ల ఇళ్ల స్థలం మంజూరు చేసి, ఇంటి నిర్మాణం కోసం రూ. 5లక్షల రుణాన్ని ఇవ్వాలని కోరుతూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు నాయకులు నబీ రసూల్ అధ్యక్షతన మంగళవారం ధర్నా నిర్వహించారు. సిపిఎం జిల్లా నాయకులు నాగేశ్వరరావు, శాఖ కార్యదర్శి బి. కరుణాకర్‌లు మాట్లాడుతూ సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా చైతన్యయాత్రలో ప్రజల నుండి వచ్చిన సమస్యలను ఎక్కడికక్కడ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఏ గ్రామానికి వెళ్లినా సమస్యలు కుప్పలు తిప్పగానే ఉన్నాయన్నారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వ్యక్తిగత అర్జీలతోపాటు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్‌కు అందజేశారు. తహశీల్దార్ కుమారస్వామి మాట్లాడుతూ గోనెగండ్ల మండలంలో ప్రభుత్వ స్థలాలు చాలా తక్కువగా ఉన్నాయని, ఉన్నచోట గుర్తించడంతోపాటు లేనిచోట ప్రభుత్వానికి నివేదిక పంపి ల్యాండ్ ఆకుపేషన్‌కు పెట్టి అర్హులైన అందరికీ ఇంటి స్థలాలు ఇస్తామన్నారు. ధర్నాలో జి. రాజు, బజారి, హనుమంతు, సురేష్, మహబూబ్బీ, ఖాజా హుస్సేన్, షాహిన్‌బీ, పర్వీన్‌బీ, ప్రజలు పాల్గొన్నారు.



గోనెగండ్ల గోనెగండ్ల తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

మతోన్మాదులకు వ్యతిరేకంగా పోరాటం

ప్రజాశక్తి -ఆదోని

భారత రాజ్యాంగ పరిరక్షణకు నిర్వహించే పోరాటాలకు అభ్యుదవాదులు కలిసి రావాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్ బాబు కోరారు. బుధవారం ఆదోని ఎఐవైఎఫ్ కార్యాలయంలో నాయకుల సమావేశం నిర్వహించారు. అజయ్ బాబు మాట్లాడారు. భారతదేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన భగత్ సింగ్ ,రాజు గురు, సుకుదేవ్ స్ఫూర్తితో ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు. భారత రాజ్యాంగ అంబేద్కర్ రాజ్యాంగాన్ని పరిరక్షించుటకు లౌకిక వాదులంతా పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. అందులో భాగంగానే ఈనెల 14వ వరకు బహిరంగ సభలు సమావేశాలు ధర్నాలు నిర్వహించి పేద ప్రజలకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని తెలిపారు. సమావేశంలో పట్టణ మండల కార్యదర్శులు సుదర్శన్ ,కల్లుబావి రాజు ఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి ఒబి నాగరాజు, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఐ నాయకులు అంజ్‌బాబు

IN THE COURT OF THE HON'BLE
XXII JUNIOR CIVIL JUDGE,
CITY CIVIL COURT,
AT HYDERABAD
O.S.NO.2842 OF 2024

Between:
Union Bank of India, (erstwhile Andhra Bank merged in UBI) Credit Card Division, Koti, Hyderabad, represented by the Manager ...Plaintiff

And

D1. Sri K Jayaraj, S/o KV Subbaiah, aged about 56 years, Occ: Project Director, R/o18- 88-C2, Sri Nagar colony, B Camp, Nandyal Road, Kurnool, Andhara Pradesh- 518002
D2. Smt. K Kavitha, W/o Sri K Jayraj, aged about 40 years, R/o R/o18-88-C2, Sri Nagar colony, B Camp, Nandyal Road, Kurnool, Andhara Pradesh- 518002 ...Defendants

The plaintiff filed the above numbered suit against you, for recovery of Rs.2,22,953.09Ps. (Rupees Two Lakh Twenty Two Thousand Nine Hundred Fifty Three and Nine Paise only) together with subsequent interest @2.95% per month compounded monthly and service charges from date of suit till realization and costs and the same stands posted to 17-04-2025 for your appearance in person or through duly appointed Advocate at 10-30A.M and if you fail to so appear, the matter will be decided on merits, in your absence.

(BY ORDER OF THE COURT)
Sd/- (S.VIKRAMADITYA BABU)
Counsel for the Plaintiff
H.No.16-11-16/T/5,
West Prasanthnagar Colony,
Moosarambagh, Hyderabad-500 036

వ్యాధుల పట్ల అవగాహన పెంచాలి

- నోడల్ అధికారి డాక్టర్ రఘు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు: ప్రజల్లో వ్యాధుల పట్ల అవగాహన పెంపొందించాలని నోడల్ అధికారి డాక్టర్ రఘు పేర్కొన్నారు. పట్టణంలోని క్విబుల కాలనీలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తల మాసంతపు సమీక్షా సమావేశాన్ని డాక్టర్ సాయి జాహ్నవి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సంచార చికిత్స కార్యక్రమ నోడల్ అధికారి డాక్టర్ రఘు హాజరై మాట్లాడారు. ఇంటింటి సర్వే సమయంలో సాధారణ, దీర్ఘకాలిక వ్యాధులు, క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు, గర్భిణులు, బాలింతలు, తగిన బరువు లేని పిల్లలు, క్షయ, కుష్టు వ్యాధులు, మలేరియా, డెంగ్యూ వ్యాధులతో బాధపడుతున్న వారిపై దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు నిస్సిగ్రేస్, వీణా శ్రీనివాస్, ఆరోగ్య విస్తరణ అధికారి విజయ కృష్ణ, ఖలీల్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నోడల్ అధికారి డాక్టర్ రఘు

మహారాజ శ్రీ కర్నూలు రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఐ.ఎ.నెం.250/2024 ఇన్ ఓ.యస్.నెం.668/2022

అమీదాబి ...అర్జీదారు/వాది(ఎదురి)

-వర్సెస్-

బందెల మాబున్ని మరియు ఇతరులు ...రెస్పాండెంట్లు/ప్రతివాదులు

3,5వ రెస్పాండెంట్లకు నోటీసులు

3.షేక్.నసీమా తండ్రి బందెల.సుభాన్.
5.బందెల రసూల్ తండ్రి బందెల.సుభాన్.
ఇద్దరి నివాసం: ఇంటి.నెం.5-36,ప్యాలకుర్తి గ్రామం, కోడుమూరు మండలం, కర్నూలు జిల్లా.

పైనెంబరు దావాలో అర్జీదారు/వాది, రెస్పాండెంట్లు/ప్రతివాదులు అయిన మీపైన ఫైనల్ డిక్రిని మంజూరు చేయమని కోరుతూ అర్జీదాఖలు చేసినాది. ఇందులో మూడవ మరియు ఐదవ రెస్పాండెంట్లు/ప్రతివాదులు అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 05-05-2025 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు అర్జీ మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా : 05-05-2025

పి.హరినాథ్‌చౌదరి
అర్జిదారు పరం అడ్వకేటు,
కర్నూలు.

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియ జేయడం ఏమనగా పాస్‌పోర్టు (N1246677) నందు **దూదేకుల కాసింవలి** (DUDEKULA KHASIM VALLI) S/o **దూదేకుల కాశన్న,** డోర్ నెం.10/161-డి, రవీంద్రనగర్, కడప, వై.ఎస్.ఆర్.జిల్లా-516003, ఆంధ్రప్రదేశ్ అని కలదు.

అలాగే ఆదార్‌కార్డు నందు **కాసింవలి దూదేకుల** (KASEEMVALI DUDEKULA) S/o **కాశన్న దూదేకుల** (5414 9915 0636) డోర్ నెం.1/27, పుచ్చకాయలమాడ (గ్రామం & పోస్టు), కర్నూలు జిల్లా. ఆంధ్రప్రదేశ్. పిన్‌కోడ్-518380 అని కలదు. ఈ రెండింటిలో ఉన్న పేర్లు ఒక్కటే అని గమనించ గలరు.

ఇట్లు
తమ విధేయుడు :
కాసింవలి దూదేకుల
సెల్ : 7569664848

పౌష్టిక ఆహారంతోనే ఆరోగ్యం : సిడిపిఒ

ప్రజాశక్తి - దేవనకొండ

పౌష్టికాహారంతోనే ఆరోగ్యంగా ఉంటామని సిడిపిఒ మద్దమ్మ పేర్కొన్నారు. పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం పౌష్టికాహార వారోత్సవాలను నిర్వహించారు. బాలింతలు, గర్భిణులకు ఆమె పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు వంటి ఆహార పదార్థాలను ఎక్కువ మోతాదుతో తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్వైజర్లు షాహిదా, సునీత పాల్గొన్నారు.

నాణ్యమైన ఆహారం అందించాలి : ఫుడ్ కమిషన్ చైర్మన్

ప్రజాశక్తి- దేవనకొండ

రాష్ట్ర ప్రభుత్వం చిన్నారులకు, బాలింతలకు, విద్యార్థులకు అంగన్వాడి కేంద్రాలలో, ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా అందిస్తున్న ఆహార పదార్థాలు నాణ్యతతో అందించాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ ప్రతాపరెడ్డి సూచించారు. మంగళవారం మండల కేంద్రమైన దేవనకొండలో అంగనవాడి కేంద్రం-1,6 కేంద్రాలను పరిశీలించారు. ఆయా కేంద్రాలలో టీచర్,ఆయాల రికార్డులు తనిఖీ చేశారు. ఆయా కేంద్రాలలో అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని పరిశీలించారు. పాలు, గుడ్లు సరఫరా ఎలా చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. నెలలో రెండుసార్లు సరఫరా చేయాలని ఒక సారి మాత్రమే చేసినట్లు రికార్డులు ఉన్నాయని టీచర్ల పనితీరు మెరుగుపరుచుకోవాలని, పర్యవేక్షణ సక్రమంగా చేయాలని సంబంధిత ఐసిడిఎస్ ఉన్నతాధికారులకు సూచించారు. అదేవిధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. వంట మనుషులు తయారు చేసే మధ్యాహ్న భోజన పథకంలోని ఆహార పదార్థాలను రుచి చూశారు. బియ్యం చిక్కీలు, రాగి మాల్ట్ ప్యాకెట్ల స్టాక్ పాయింట్ ను పరిశీలించారు. అనంతరం చౌక దుకాణం-17 కేంద్రాన్ని సందర్శించి బియ్యం స్టాక్ రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ రాజా రఘువీర్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ రాజు, గోపాల్, ఐసిడిఎస్ సిడిపిఓ మద్దమ్మ, మండల తాసిల్దార్ ప్రసాదరాజు, మండల విద్యాశాఖ అధికారులు తిమ్మారెడ్డి, విజయనిర్మల, ఐసిడిఎస్ సూపర్వైజర్లు షాయిదా, సునీత పాల్గొన్నారు.

ఫీజుల కోసం విద్యార్థులపై ఒత్తిడి

ప్రజాశక్తి - మంత్రాలయం

వేసవి సెలవులు సమీపిస్తుండడంతో విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేసేందుకు ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు ఒత్తిడి పెంచింది. ఈ నెల 23 నుండి ప్రభుత్వం వేసవి సెలవులు ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాల ఆదేశాల మేరకు పాఠశాలల సిబ్బంది విద్యార్థుల ఫోన్లు చేసి ఫీజులు సకాలంలో చెల్లించాలని, లేని పక్షంలో మీ పిల్లలకు పరీక్షలు పెట్టమని హెచ్చరించి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని తల్లిదండ్రులకు తెలిపారు. ప్రయివేటు పాఠశాలలు వ్యాపార కేంద్రాలుగా మారి వివిధ రకాల ఫీజుల పేర్లతో దండుకుంటున్నాయి. పాఠశాల ఫీజు, బస్సుల ఫీజు, పుస్తకాల ఫీజు, యూనిఫాం ఫీజులు, పాఠశాలల వార్షికోత్సవం నిర్వహణ కోసం ఫీజులు అంటూ రకరకాల కారణాలతో జలగల్లాగా తల్లిదండ్రుల రక్తం పీల్చే పనిగా పెట్టుకున్నారని తల్లిదండ్రుల వాపోతున్నారు. ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఫీజులు పెంచి వసూలు చేస్తున్నా మండల విద్యాధికారి మాత్రం చోద్యం చూస్తున్నారని తల్లిదండ్రుల ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఫీజుల విషయంలో విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేలా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

పారిశుద్ధ్యంలోపిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని పట్టణంలోని శ్రీనివాస భవన్, వైఎంకె నగర్, పశువుల కభేళాల దగ్గర పారిశుధ్య పనులను మున్సిపల్ కమిషనర్ ఎం కృష్ణ మంగళవారం పరిశీలించారు. అలాగే శ్రీనివాస్ భవన్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌లను ఆయన సందర్శించి టిఫిన్ క్వాలిటీపై ఆరా తీశారు. అలాగే అన్న క్యాంటీన్‌లో పెట్టే టిఫిన్, భోజనం సరిగా ఉందా లేదా అని స్వయంగా కమిషనర్ పరిశీలించి అక్కడున్న ప్రజలను అడిగి తెలుసుకున్నారు. 32వ వార్డులోని పెద్ద, చిన్న వధశాలను పరిశీలించారు. అపరిశుభ్రంగా ఉన్నందున కటిక వాళ్లకు తగు సూచనలిచ్చి పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించినారు. పరిశుభ్రతను మెరుగుపరచకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణంలోని ఆయా ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు.

IN THE COURT OF THE HON'BLE IInd ADDL. DISTRICT JUDGE CUM MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL, KURNOOL AT : ADONI
M.V.O.P. NO. 61/2004

Between:
Boya Mahesh. ...Petitioner

Vs

1. Yerukala Karthik (Driver)
2. Munshi Zameer Basha (Owner)
3. M/S ICICI Lombard General Insurance Company Ltd. Rep.by Claims Manager, Kurnool Branch. ...Respondents

NOTICE TO THE RESPONDENT No. 1

To
R1. Yerukala Karthik S/o Late. Y.Yerriswamy, Hindu, Aged about 35 years, R/o Martigeri, Adoni Town. Now at Present residing Ganesh circle, Adoni Town & Post Kurnool-Dist. (Driver of Tractor bearing No AP 39 TQ 1685, Trailer bearing No.AP 39 TQ 1686).

Whereas the above named petitioner have instituted the petition under Section 166 (1)(a) of Motor Vehicles Act for claiming compensation against you for the injuries sustained by him in the accident. You are hereby summoned to appear before this court in person or through and advocate on 10-04-2025 at 10.30 AM to answer the said claim and you are hereby directed to produce on that day all the documents upon which you intend to relay in support of your defence.

Take notice that in default of your appearance on the day before mentioned the petition will be heard and determined in your absence.

Given under my hand and the seal of this court, this the 10th day April, 2025.

//BY ORDER OF THE COURT //
Hearing Date 10-04-2025.
ADONI.

Sri. B.Veeresh. MSW, B.ed, LL.B
Sri.B.Hanumesh, B.Com.LL.B.
Advocate's Petitioner, Adoni
Cell No. 9533330608

మహారాజశ్రీ కర్నూలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

యస్.ఓ.పి.నెం.1/2025

1.జాకటి పద్మ
2.జాకటి మస్తాన్
3.జాకటి శ్రావణి
4.జాకటి మాధురి
5.జాకటి సరస్వతి

అందరి నివాసం.ఇంటి.నెం.45-485-31-ఎ, నరసింహారెడ్డినగర్, కర్నూలుసిటి. ... అర్జీదారులు

(ఎదురి)

ది కమాండెంట్ 7వ బెటాలిన్, డిచ్‌పల్లి,కామరెడ్డి జిల్లా తెలంగాణ రాష్ట్రం ... రెస్పాండెంట్లు

జనరల్ నోటీసు

కర్నూలుజిల్లా, కర్నూలు గ్రామం, నరసింహారెడ్డి నగర్, గ్రామ ప్రజలకు తెలియజేయమేమనగా పై నెంబరు యస్.ఓ.పి.లో జాకటి మాసన్న 22-01-2024 వ తేదిన చనిపోయినాడని అతనికి పై కనబరచిన అర్జీదారులు వారసులమని వారసత్వ సర్టిఫికేటు ఇప్పించమని మరియు ఫ్యామిలి పెన్షన్ వగైరాలు రెస్పాండెంటు నుండి రాగోరి పర్మిషన్ ఇప్పించమని 1వ అర్జిదారు అర్జీదాఖలు చేసినది. ఇందులో ఎవరికైనా ఏమైన అక్షేపణలు వున్న యెడల 06-5-2025వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల సదరు అర్జీ మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా : 06-05-2025

వై.ప్రకాశ్‌రెడ్డి,
అర్జీదారుల పరం అడ్వకేటు,
కర్నూలు.

కూటమితోనే అభివృద్ధి

- మండల కన్వీనర్ సుధాకర్

ప్రజాశక్తి - హాలహర్వి

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని మండల కన్వీనర్ సుధాకర్ అన్నారు. మండలంలోని గూళ్యం గ్రామంలో సిమెంట్ రోడ్డుకు మంగళవారం భూమి పూజ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనులతో ముందుకెళ్తుందన్నారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు వేయిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జీ పాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రాజన్న స్వామి, ఎల్ఎల్‌సి డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ మల్లప్ప, నాయి బ్రాహ్మణ జిల్లా నాయకులు కడమనే వీరేష్ పాల్గొన్నారు.

రేషన్‌పై లబ్ధిదారులకు అనుమానాలు..

తహసీల్దార్‌కు మొరపెట్టుకున్న డీలర్లు

ప్రజాశక్తి - మంత్రాలయం

రేషన్ కార్డులకు తగిన రేషన్ బియ్యం రావడం లేదని, ఉన్న వాటిని పంపిణీ చేసినా లబ్ధిదారులు తమపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని డీలర్లు తహశీల్దార్ ఎస్. రవికి మొర పెట్టుకున్నారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రవిని కలిసి బియ్యం కొరతపై ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండలానికి అవసరమైన రేషన్ బియ్యం 2986.14 క్వింటాళ్లు రాగా, ఈ నెల 2362.463 క్వింటాళ్లు వచ్చినట్లు తెలిపారు. 623.667 క్వింటాళ్ల బియ్యం తక్కువ వచ్చాయని డీలర్లకు చెప్పారు. గత నెల బ్యాక్ లాక్ చూపించిన బియ్యం, ఈ పంపిణీ కోసం వచ్చిన బియ్యాన్ని లబ్ధిదారులకు సక్రమంగా వేయింగ్ మిషన్ ఆధారంగా పంపిణీ చేయాలని లేని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు.